క్లుప్తంగా...

బ్యాంక్ ఖాతాలకు ఆధార్‌తో అనుసంధానం చేసుకోండి

దూద్‌బౌలి: బహదూర్‌పురా మండల పరిధిలోని వితంతువు, వికలాంగులు, వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారులు తమ బ్యాంక్ ఖాతాలకు ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని బహదూర్‌పురా తహసీల్దార్ జుబేదా బేగం సూచించారు. ముఖ్యంగా చందులాల్ బారాదరి (19–2 వార్డు), నూర్‌ఖాన్ బజార్‌లోని 22 వార్డులకు చెందిన లబ్ధిదారులు వెంటనే తమ ఖాతాలు ఉన్న బ్యాంక్‌లకు వెళ్లి ఆధార్ కార్డులతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు మండల కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని.. బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేసుకోకపోతే తమ పింఛన్లు నిలిచిపోతాయన్నారు.

వైఎస్సార్‌టీపీ పటిష్టతకు కృషి చేస్తా


జుల్ఫికర్ హుస్సేన్ ఖాన్

గోల్కొండ: పార్టీ పటిష్టతతో పాటు పార్టీ ఆశయ సాధనకు కృషి చేస్తానని కార్వాన్ నియోజకవర్గం వైఎస్సార్ తెలంగాణ పార్టీ సింగిల్ కో ఆర్డినేటర్‌గా నియమితులైన జుల్ఫికర్ హుస్సేన్‌ఖాన్ అన్నారు. గురువారం ఆయనకు సింగిల్ కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ వైఎస్సార్ సీపీ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి తాను క్రమశిక్షణ గల కార్యకర్తగా పని చేస్తున్నానన్నారు.

భగీరథ మహర్షికి ఘన నివాళి


కార్వాన్‌లో భగీరథ మహర్షికి నివాళులర్పిస్తున్న దృశ్యం

గోల్కొండ: శ్రీ సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలు గురువారం కార్వాన్ ఉప్పర్‌బస్తీలో ఘనంగా జరిగాయి. కార్వాన్ సగర సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సంఘం నాయకులు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సగర సంఘం యువజ విభాగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేశ్‌సాగర్, అనీల్‌సాగర్, రక్షిత్‌సాగర్ పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

గన్‌ఫౌండ్రీ: ప్రస్తుత పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధంగా కావాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బి.జగదీశ్వర్ రావు అన్నారు. గురువారం బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల 136వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికపై విద్యార్థులు పట్టు సాధించాలని సూచించారు. నిజాం కళాశాల ఎంతో గొప్ప చరిత్రకలిగిన కళాశాల అని, వారసత్వ సంస్థకు సంపదలాంటి దన్నారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయిలో ఉన్నారని ప్రస్తుత విద్యార్థులు కూడా గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. విద్యార్థులు నిరంతరం క్రమశిక్షణతో ఉండి ఉన్నత స్థానాలను చేరుకుంటారని అన్నారు. శాసన మండలి సభ్యులు గోరేటి వెంకన్న, నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా, వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

యాకుత్‌పురా: కొన్ని నెలలుగా కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ అధికారులకు సూచించారు. గురువారం ఆయన ఎమ్మెల్సీ మీర్జా రైమత్ అలీ బేగ్, తలాబ్ చంచలం కార్పొరేటర్ డాక్టర్ సమీనా బేగం, పలువురు అధికారులతో కలిసి తలాబ్‌చంచలం డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా తలాబ్‌కట్టా, భవానీనగర్, నషేమాన్‌నగర్, సిద్ధిఖీనగర్, చాచా గ్యారేజీ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి ఆ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతిపై జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులతో ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నాలా విస్తరణ పనులు, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను చేపట్టామన్నారు.


బస్తీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ తదితరులు

దర్జాగా రోడ్డు కబ్జా

- దుకాణాల ముందు అడ్డగోలుగా వస్తువులు ఏర్పాటు చేస్తున్న వ్యాపారులు
- నిత్యం తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు, వాహనదారులు


మీరాలంమండి కమాన్ రోడ్డులో దారిని ఆక్రమించి కొనసాగిస్తున్న వ్యాపారాలు

చార్మినార్: నిజాం కాలం నుంచి కొనసాగుతున్న మీరాలంమండి కూరగాయల మార్కెట్‌లో స్థానిక వ్యాపారులు రోడ్డును కబ్జా చేసి రోడ్డుకు ఇరువైపులా తమ వస్తువులను ఏర్పాటు చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. అటు రైతులతో పాటు వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిజాం కాలంలో 1805లో అప్పటి ప్రధాని నవాబ్ ఆలం యార్ జంగ్ బహదూర్ అప్పట్లో నగర ప్రజలకు కూరగాయలను అందుబాటులో ఉంచడానికి మీరాలమండిని ఏర్పాటు చేసినట్లు ఇక్కడి పూర్వీకులు చెబుతున్నారు. నగర ప్రజలకు పెద్ద ఎత్తున అన్ని రకాల కూరగాయలు ఒకే చోట విక్రయించడానికి ఏర్పాటు చేసిన ఈ మీరాలంమండి దశాబ్దాలు గడుస్తున్నా.. ప్రజా ఆదరణ కొనసాగుతుంది. పాతబస్తీలోని మీరాలం మండి పరిసర ప్రాంతాల వినియోగదారులే కాకుండా దూరపు ప్రాంతాల నుంచి సైతం


దారి సక్రమంగా లేక తప్పని ట్రాఫిక్ తిప్పలు

ఇక్కడికి వచ్చి తమకు అవసరమైన కూరగాయలను ప్రతినిత్యం ఖరీదు చేస్తుంటారు. దీంతో ప్రతిరోజూ మీరాలంమండి కూరగాయల మార్కెట్ రైతులు, వినియోగదారులు, వ్యాపారులతో కిటకిటలాడుతుంది.

పాతబస్తీ నుంచి రాకపోకలు సాగించే రెండు ప్రధాన రోడ్లకు నడుమ..

మీరాలంమండి కూరగాయల మార్కెట్‌తో పాటు నిత్యావసర వస్తువుల క్రయవిక్రయాలు సైతం ఇక్కడ పెద్ద ఎత్తున కొనసాగుతాయి. పాతబస్తీకి వెళ్లే రెండు రోడ్ల నడుమ ఈ మీరాలంమండి కూరగాయల మార్కెట్ ఉంది. మదీనా నుంచి పాతబస్తీకి వచ్చే ప్రధాన రోడ్డులోని పత్తర్‌గట్టి రోడ్డు ద్వారా లోనికి వస్తే మీరాలంమండి కూరగాయల మార్కెట్ దర్శనమిస్తుంది. అలాగే దారుషిఫా, పురానీహవేలి ప్రధాన రోడ్డు నుంచి లోనికి వస్తే కూడా మీరాలంమండి దారి కనిపిస్తుంది. ఇలా పాతబస్తీలోని రెండు ప్రధాన రోడ్లకు నడుమ మీరాలంమండి కూరగాయల మార్కెట్, ఫుడ్ గ్రేన్ మర్చంట్ వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఎంతో చారిత్రాక ప్రాధాన్యత గల ఈ మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. కేవలం 24 అడుగల రోడ్డు ఉన్న ఈ మార్కెట్‌లో ప్రతిరోజూ గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి.

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి..

- సంబంధిత ట్రాఫిక్ పోలీసులతో పాటు లా అండ్ ఆర్డర్ పోలీసులు కూడా ఈ సమస్యపై దృష్టి సారించడం లేదు.
- ఒక్కసారి ఈ రోడ్డుపైకి వచ్చే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు నరకయాతన అనుభవిస్తున్నారు.
- ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి పోలీసులు ముందుకు రాకపోవడంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. దీంతో వాహనదారులు ఒకరికొకరు వాగ్వాదానికి దిగి ఘర్షణ పడుతున్నారు.
- ఇక్కడి ఇరుకు రోడ్డులోని ఫుడ్ గ్రేన్ మర్చంట్స్ దుకాణాల నిర్వాహకులు తమ దుకాణాల ముందు నాలుగైదు అడుగుల మేరకు రోడ్డును ఆక్రమించి తమ వస్తువులను ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలమవుతుంది.
- దుకాణాల ముందు ఏర్పాటు చేస్తున్న తమ వస్తువులను తొలగిస్తే వాహనదారులకు ఇబ్బందులు తొలగిపోతాయని వినియోగదారులు అంటున్నారు.

విద్యార్థులు ఆధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలి


మాట్లాడుతున్న ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ

అబిడ్స్: విద్యార్థులు మారుతున్న కాలానుగుణంగా ఆధునిక సాంకేతికతతో ముందుకు పయనించాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మెథడిస్ట్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఓస్ట్ మూడు రోజుల పాటు కొనసాగే వేడుకలను గురువారం కళాశాల ఆవరణలో ఆయన ప్రారంభించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీలో పెనుమార్పులు వస్తున్నాయన్నారు. మెథడిస్ట్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ తరచూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. మెథడిస్ట్ కళాశాలల కార్యదర్శి, చీఫ్ ప్యాట్రన్ కె.కృష్ణారావు మాట్లాడుతూ.. తమ కళాశాలలో విద్యార్థులను మారుతున్న సాంకేతిక విప్లవానికి అనుగుణంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూల్యాంకణ నిపుణులు డాక్టర్ ఆర్.అఫీస్‌భాషా, ఎంసీఈటీ ప్యాట్రన్ డాక్టర్ ఎం.లక్ష్మీపతిరావు, డైరెక్టర్ డాక్టర్ ప్రభు జి.బెనాకో, కన్వీనర్ డాక్టర్ లావణ్య, ఎం.రోహన్ అండే, తాజ్దార్ అలీ, సచ్చంద్రనాథ్, వినోద్‌గుప్తా పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

చార్మినార్: ట్రాఫిక్ నియామాల పట్ల అవగాహన లేమితో పాటుగా నిర్లక్ష్యం అన్ని ప్రమాదాలకు మూలమని గోషామహల్ ట్రాఫిక్ శిక్షణ సంస్థ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ మాట్లాడుతూ.. యువతీ, యువకులు హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడపటం నిర్లక్ష్య ధోరణితో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. డాక్టర్ నీరజా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రామ్ అధికారులు డాక్టర్ కృష్ణ చంద్రకీర్తి, డాక్టర్ ఎల్.తిరుపతి, డాక్టర్ డి.నాగరాజు, డాక్టర్ జయ కాగడా, డాక్టర్ బి.సుదక్షణ, డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు.



దాడి కేసులో రౌడీషీటర్‌కు రిమాండ్

బహదూర్‌పురా: ఓ వ్యక్తిపై దాడి చేసిన రౌడీషీటర్‌ను కాలాపత్థర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య తెలిపిన వివరాల ప్రకారం... తాడ్‌బన్ షా ఫంక్షన్ హాల్ వద్ద కారులో ఉన్న మహ్మద్ తాహేర్ అలీని కావాలని రౌడీషీటర్ మహ్మద్ అలీ హుస్సేన్, పరారీలో ఉన్న ఫహాద్, జావీద్ కలిసి 25న రాత్రి 1.30 గంటలకు షా ఫంక్షన్ హాల్ వద్ద దాడి చేసి తాహేర్ అలీని గాయపరిచారు. తాహేర్ నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు రౌడీషీటర్ మహ్మద్ అలీ (31)ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరికి రిమాండ్

బహదూర్‌పురా: హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు నిందితులను కాలాపత్థర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాలాపత్తర్‌కు చెందిన మీర్జా ఖాదర్ బేగ్‌ను రామ్నాస్‌పురా ధోబీ ఘాట్ వద్ద అడ్డగించి మహ్మద్ ఇస్మాయిల్ (22), మహ్మద్ సైఫ్ ఖాన్ (21)లు కర్ర, కత్తితో ఈనెల 24న దాడి చేసి పారిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులిద్దరిని అరెస్ట్ చేశారు.

మరో కేసులో..

పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని మహ్మద్ ఉమర్ అన్సారీ (27) కాలాపత్తర్‌కు చెందిన మహ్మద్ ఖాసింపై కులీ కుతుబ్ షా పాలిటెక్నిక్ కళాశాల వద్ద దాడి చేసి గాయపరిచారు. మహ్మద్ ఖాసిం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మహ్మద్ ఖాసింను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

మజ్జిగ పంపిణీ

విజయనగర్‌కాలనీ: సందర్శిని హోటల్ మేనేజ్‌మెంట్ సౌజన్యంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్‌లోకి రెడ్‌క్రాస్ హైదరాబాద్ బాలబడి పిల్లలకు గురువారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ పంపిణీ నెలరోజుల పాటు కొనసాగుతుందని సందర్శిని హోటల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు సుదర్శన్, సుప్రబా పేర్కొన్నారు. బాలబడి స్కూల్ టీచర్స్ నాజియా, దుర్గ, రెడ్‌క్రాస్ సిబ్బంది లక్ష్మి, వెంకట్, మహేంద్రరెడ్డి, సత్యలక్ష్మి పాల్గొన్నారు.

ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ప్రధాన కార్యదర్శిగా రాహుల్



చార్మినార్: భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ప్రధాన కార్యదర్శిగా మీరాలంమండికి చెందిన గాజుల రాహుల్ (గబ్బర్) నియమితులయ్యారు. 2023 ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాల కోసం ఏర్పాటైన నూతన కమిటీకి గాజుల రాహుల్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగనున్నారు. ఇప్పటికే మూడు సార్లు ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ కార్యదర్శిగా పని చేసిన ఆయనకు ఈసారి ప్రధాన కార్యదర్శి బాధ్యతలు దక్కాయి. అంతేకాకుండా మీరాలం మండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ కోశాధికారిగా కూడా పని చేస్తున్నారు.

ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం


వేడుకల్లో నందకిశోర్ వ్యాస్ బిలాల్ తదితరులు


చాంద్రాయణగుట్టలో.. ముప్పిడి సీతారాంరెడ్డి


లక్ష్మీనగర్ చౌరస్తా వద్ద.. జీవన్‌సింగ్

చాంద్రాయణగుట్ట: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చాంద్రాయణగుట్టలో పార్టీ నాయకులు గురువారం జెండాలను ఆవిష్కరించారు. ఇంద్రానగర్‌లో పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి ముప్పిడి సీతారాంరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు. ఉప్పుగూడలో డివిజన్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. దిలీప్‌కుమార్, సాయిలు, దర్శన్, శంకర్ ముదిరాజ్, సాప కృష్ణ, విజయలక్ష్మి, సంధ్య, భాగ్య లక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే దేశాభివృద్ధి..

అబిడ్స్: బీఆర్‌ఎస్‌తోనే దేశ అభివృద్ధి జరుగుతుందని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గోడేకబర్ ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్ వైపే ఉన్నారన్నారు. సురేష్ ముధిరాజ్, శైలేష్ కురుమ, పప్పుమాత్రే, జయశంకర్, శ్రీనివాస్‌గౌడ్, సునీల్‌సింగ్, పూజవ్యాస్ బిలాల్, అనిత, సంతోషి, ధరణ్, లక్ష్మణ్, టంపు శర్మ, రాజయాదవ్ పాల్గొన్నారు.

మెట్టు వెంకటేష్ ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలు చేశారు. శీలం యాదవ్, పూజారిలాల్, మహేందర్, అనిల్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

కార్వాన్‌లో..

గోల్కొండ: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్ సింగ్ ఆధ్వర్యంలో లక్ష్మీనగర్ చౌరస్తా వద్ద పార్టీ పతాకావిష్కరణ చేసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గుడిమల్కాపూర్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్, తూంకుంట అరుణ్ కుమార్, రఘు, సురేందర్ రెడ్డి, రంగారెడ్డి తదితరులున్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్


స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ డీసీపీ అశోక్ కుమార్, దక్షిణ మండలం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌రావు

చార్మినార్: కొంత మంది ఉద్దేశపూర్వకంగా ప్రోటోకాల్ కింద కేటాయించే హారన్‌లను అక్రమంగా వినియోగిస్తూ ఇతర వాహనదారులకు కలిగిస్తున్న ఇబ్బందులను చెక్ పెట్టడానికి హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అంబులెన్స్, మంత్రులు, ఇతర ప్రోటోకాల్ ఉన్నతాధికారులు కాకుండా ఫేక్ లేబుల్‌లతో పాటు కొంత మంది సైరన్‌లను దుర్వినియోగం చేస్తున్నారు. వీరిని కట్టడి చేయడానికి కమిషనర్ ఆదేశాల మేరకు నగర ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అనుమతి లేని పలు వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. ఈ మేరకు దక్షిణ మండలం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో గురువారం పాతబస్తీ పిసల్‌బండలో జరిగిన తనిఖీల్లో నగర ట్రాఫిక్ డీసీపీ అశోక్‌కుమార్ పాల్గొని పలు వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు.

మెహిదీపట్నంలో..

గోల్కొండ: అక్రమ పార్కింగ్‌లపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు. గురువారం మెహిదీపట్నం మేరాజ్ చౌరస్తా, రైతుబజార్, హసన్ కేఫ్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకుని గోషామహల్ స్టేడియానికి తరలించారు. కొంత కాలం నుంచి మెహిదీపట్నంలోని రెస్టారెంట్లు, పలు వ్యాపార సముదాయాల ముందున్న రోడ్లపై ద్విచక్ర వాహనాలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసి ఉంటున్నాయి.

జ్యోతిషం, శాస్త్రీయాంశాలు-సమాలోచనపై సదస్సు


జానపద వస్తు ప్రదర్శనను తిలకిస్తున్న ఆచార్య తంగెడ కిషన్‌రావు

నాంపల్లి: నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో సదస్సులు, విద్యార్థులకు పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జానపద కళల శాఖ, రంగస్థల కళల శాఖ విద్యార్థులు పలు రకాల ప్రదర్శనలు ఇచ్చారు. జానపద కళల శాఖ విద్యార్థులు ఏర్పాటు చేసిన జానపద వస్తు ప్రదర్శన ఆకట్టుకుంటోంది. వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు ప్రదర్శనను వీక్షించారు. రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్, విస్తరణల సేవా విభాగం ఇన్‌చార్జి రింగు రామ్మూర్తి పాల్గొన్నారు.

- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జ్యోతిష శాఖ అజెంట్ ఫ్యాకల్టీ నూనె వెంకటయ్య సమన్వయం చేసిన సదస్సుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సాగి కమలాకర శర్మ అధ్యక్షత వహించగా తంగెడ కిషన్‌రావు ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఏ.రామలింగేశ్వరరావు హాజరై సదస్సును ప్రారంభించారు. అనంతరం జ్యోతిష శాస్త్ర పరిశోధనపై–డాక్టర్ సాగి కమలాకర శర్మ, జ్యోతిష శాస్త్రం, సత్యతత్వ నిరూపణ హేతువులు–డాక్టర్ చిల్రాపూరి శివరామకృష్ణ, జ్యోతిష వైద్య శాస్త్ర అంశాలు–డాక్టర్ ఎం.సంధ్యాలక్ష్మి, జ్యోతిష శాస్త్ర ముహూర్తం ప్రాధాన్యత–డాక్టర్ ఎ.ఎస్.ఫణీంద్ర ప్రసంగించారు.

'బీజేపీ వాల్ రైటింగ్' ప్రోగ్రాం ప్రారంభం


వాల్ రైటింగ్ కార్యక్రమంలో నాంపల్లి బీజేపీ నేతలు

నాంపల్లి: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా ఇచ్చిన పిలుపులో భాగంగా నాంపల్లి నియోజకవర్గం బీజేపీ నేతలు ‹మరోసారి మోదీ సర్కార్–తెలంగాణలో ఈసారి బీజేపీ ప్రభుత్వం› అనే నినాదాన్ని గోడ మీద రాసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు గురువారం ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని దాయ్‌భాగ్‌లో వాల్ రైటింగ్ ప్రోగ్రాం గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జి ఆత్మకూరి కాంతి కిరణ్ నేతృత్వంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రవికుమార్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి భుజందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబేడ్కర్, ఆసిఫ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ముఖేష్, రెడ్‌హిల్స్ డివిజన్ అధ్యక్షుడు కొల్లూరు క్రాంతి, విజయనగర్‌కాలనీ డివిజన్ అధ్యక్షుడు ఆనంద్, అహ్మద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్, నాంపల్లి నియోజకవర్గం వాల్ రైటింగ్ ఇన్‌చార్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం


మాట్లాడుతున్న నారాయణరావు

సుల్తాన్‌బజార్: ప్రపంచ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 7న స్ఫూర్తి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య గురువులకు గురుబ్రహ్మ పురస్కారాల ప్రదానం చేస్తున్నట్లు అకాడమీ నిర్వాహకులు నారాయణరావు తెలిపారు. ఈ మేరకు గురువారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాట్య గురువులకు గురుబ్రహ్మ పురస్కారాలను మే 7న బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. శాస్త్రీయ నృత్యం, కూచిపూడి, భరతనాట్యం, కథక్, పేరిణి, ఒడిసి మొదలకు నృత్యాల గురువుల ప్రతిభలను ప్రోత్సహించేందుకు ఈ పురస్కార ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 30వ తేదీ వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. మిగతా వివరాలకు 96523 47207లో సంప్రదించవచ్చు.

మజ్లిస్‌కు ప్రజాదరణ మెండు: ఎమ్మెల్యే కౌసర్


మజ్లిస్ నాయకులతో ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: మజ్లిస్ పార్టీకి ప్రజాదరణ మెండుగా ఉందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన టోలిచౌకి మేరాజ్ కాలనీలోని తన పార్టీ కార్యాలయంలో నానల్‌నగర్, గోల్కొండ డివిజన్‌లకు చెందిన మజ్లిస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెంట వెంటనే తెలుసుకునేందుకు, స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండేందుకు మజ్లిస్ ఏరియా కమిటీలను నియమించిందన్నారు. ఏరియా కమిటీల ప్రతినిధులు తన ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి వివక్ష లేకుండా ఆ ప్రాంత సమస్యలను తన దృష్టికి తేవడం, తాను వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో సుమారు రూ. 300 కోట్లతో డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తయితే డ్రైనేజీ సమస్యలకు శాశ్వతంగా చెక్ పెట్టవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, నాయకులు మీర్జా బేగ్, మాజిద్ తదితరులున్నారు.

ఎంబీ. కృష్ణయాదవ్‌కు సముచిత స్థానం కల్పించాలి

సుల్తాన్‌బజార్: టీజీఓ నాయకులు కృష్ణయాదవ్‌కు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు కాందూరి కృష్ణమాచారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో టీఎన్జీఓస్ నాయకుడిగా ఎంబీ కృష్ణయాదవ్ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సకలజనుల సమ్మె, మిలియన్‌మార్చ్ లాంటి కార్యక్రమాలకు తనవంతు కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.


హనుమాన్ ఆలయంలో కృష్ణయాదవ్‌ను సన్మానిస్తున్న జేఏసీ నాయకులు